# తెలంగాణలో రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్

## రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత

## మూసి నదిలో ఖమ్మంలో పేదల ఇల్లు కూల్చిన కాంగ్రెస్ సర్కార్

## గల్ఫ్ దేశాలలో యుద్ధం ఉన్నందున ఒమన్ దేశం మీదుగా స్వదేశానికి రావాలని కేంద్ర మంత్రి సూచన

## అమాయకులకు బాన్సువాడలో పోలీసులు కేసులో ఇరికించారు

## బాన్సువాడ బాధితులకు అండగా ఉంటా

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్





కామారెడ్డి, బతుకమ్మ : ప్రజల దృష్టిని దారి మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కేసుల డ్రామా ఆడితోందని, రేవంత్ రెడ్డి సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిజెపి రాష్ట్ర ముఖ్య ప్రబంధ కార్యకర్తల సమావేశానికి సోమవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్యఅతిథిగా వచ్చారు. బిజెపి జిల్లా కార్యాలయంలో బాన్సువాడ లో ఇటీవల జరిగిన సంఘటనలో అక్రమంగా కేసులకు గురై జైలు పాలైన అమాయకుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ కామారెడ్డిలో స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. మీకు మేము ఉన్నాం. ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలి అంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే హోం మంత్రి, విద్యామంత్రి శాఖలు ఉన్నాయని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదో అర్ధం కావడం లేదన్నారు. గల్ఫ్ దేశాలలో యుద్ధం ఉన్నందున భారతదేశ ప్రజలు ఒమన్ దేశం నుండి స్వదేశానికి రావాలని కేంద్ర మంత్రి సూచించారు. అధికారులు చెప్పడం లేదా లేక ముఖ్యమంత్రి తనకేమి కాదు అనే అహంకారంతో వ్యవహరిస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు. బుల్డోజర్లు తెచ్చి అమాయకులైన పేద ప్రజలందరు కూల్చుతున్నారన్నారని, బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లు మీరు కూలిస్తే అదే ప్రాంతంలోని పెద్దల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చి వేస్తామన్నారు. శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఒవైసీ అక్రమంగా నిర్మించిన ఫాతిమా కాలెజీ కూల్చడానికి పరీక్షలు అడ్డు వస్తే ఖమ్మంలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల భవిష్యత్తు గుర్తుకురాలేదా? ప్రశ్నించారు.

పేదలకు ఒక న్యాయం... ఒవైసీ కాలేజీకి మరో న్యాయమా? ప్రజలు గ్రహించాలన్నారు.

ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే బాన్సువాడలో హిందువులను జైల్లో వేస్తారా? అని ప్రశ్నించారు. హిందూ దేవాలయాలపై దాడులు చేస్తూ అమాయకులను వేధిస్తున్నారా?హిందువులారా ఇంకెన్నాళ్లు కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను భరిద్దాం? రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పుదామని ఏందిరా మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.

హిందువులంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం అని అన్నారు. బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగానితనంగా భావిస్తే గుణపాఠం తప్పదన్నారు.

రాహుల్ గాంధీ... శిక్షణా తరగతులకు కాదు...బాధిత ప్రాంతాల్లో పర్యటించండి రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చేది మూటల కోసమేమూసీ పరిధిలో పేదల ఇండ్లను కూల్చి పెద్దలతో బేరాలాడుతున్నారని ఆరోపించారు. డబ్బులు దండుకోవడం కోసమే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతు న్నారని మంత్రులు, ముఖ్యమంత్రి డబ్బులు దండుకుంటే ఎమ్మెల్యేలు బిత్తర పోతున్నా రన్నారు. నిధులు లేక అభివృద్ధి కుంటుప డుతూ ప్రజలకు ఏమి సమాధానం చెప్పా లేక ఆందోళన చెందుతున్నారన్నారు.

గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమన్నారు.

గాంధీ ఆత్మ క్షోభిస్తోంది

గుజరాత్ లో సర్దార్ పటేల్ విగ్రహం నిర్మించి మోదీ ప్రభుత్వం ప్రజల మనసులను గెలుచుకుందన్నారు.

రాష్ట్రంలో గాంధీ విగ్రహం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కుల్చుతూ ఉసురు తీస్తోందన్నారు.

అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల ఏ దేశంతో యుద్ధం వస్తుందో రాహుల్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం మొదలైన సంగతి రాహుల్ గుర్తుంచుకోవాలనీ హితవు పలికారు.

కాంగ్రెస్ తో జరిగిన యుద్ధంలో ప్రజలు దేశవ్యాప్తంగా ఆ పార్టీని బొంద పెట్టారన్నారు. మూడు రాష్ట్రాలకే కాంగ్రెస్ ను పరిమితం చేశారనీ

బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు బయట కూడా తిరగలేరన్నారు.

కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు కక్కారు. మీరు బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లను కూల్చాలనుకుంటే... అదే ప్లేస్ లో కట్టిన పెద్దల ఇండ్లను, కాంగ్రెస్ నేతల ఇండ్లను కూల్చేసేందుకు బీజేపీ కార్యకర్తలు బుల్డోజర్లతో వస్తారు. తాడోపేడో తేల్చుకుంటారు. ఒకవేళ శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలోహెచ్చరించారు.పరీక్షలున్నాయనే సాకుతో చెరువును ఆక్రమించి ఒవైసీ కుటుంబం నిర్మించిన ఫాతిమా కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం టచ్ కూడా చేయలేద న్నారు. ఖమ్మంలో ఇండ్లను నిర్మించుకుని బతుకుతున్న కుటుంబాల్లో టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు బతిమిలాడినా వినకుండా వాటిని ఎందుకు కూల్చివేశారు? ఫాతిమా కాలేజీకి ఒక న్యాయం? పేదలకు మరో న్యాయమా?" అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై, హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయిస్తూ అరాచకాలకు పాల్పడుతోందన్నారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు చేస్తోందన్నారు. రాహుల్ గాంధీ కార్యకర్తల శిక్షణకు ఇక్కడికి వచ్చింది మూటల కోసమా? లేక శిక్షణా తరగతుల కోసమా? స్పష్టం చేయాలన్నారు.

రాహుల్ గాంధీని కోరుతున్నా... దయచేసి మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న ప్రాంతాలకు వెళ్లాలని కోరుతున్నాని,అట్లాగే ఖమ్మంలో భూదాన్ భూముల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిన ప్రాంతానికి వెళ్లాలని కోరుతున్న న్నారు. అట్లాగే హిందూ దేవాలయాలపై దాడులు జరిగిన బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి, సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయాలను సందర్శించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

అట్లాగే బాన్సువాడలో అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో వేసిన బాధిత కుటుంబాలను పరామర్శించాలని కోరుతున్నా. అమాయకులైన శ్రీనివాస్ లాంటి వాళ్లను దాడులతో సంబంధం లేకుండా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు.

నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలందరికీ 4 కోట్లు ఇండ్లు కట్టి పోటీపడుతుంటే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పేదల ఇండ్లను కూల్చడంలో పోటీ పడుతున్నారని అన్నారు. 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడలు పేరుతో భయభ్రంతులకు గురి చేయాలనుకుంటోందన్నారు.బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగాని తనంగా భావిస్తే కాంగ్రెస్ కే నష్టమని, కామారెడ్డిలో బీజేపీ కార్యకర్తలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో రాష్ట్ర ప్రభుత్వానికి అంతకు మించి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్రంతోపాటు 20 రాష్ట్రాల్లో మేం అధికారంలో ఉన్నామని, మేం తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఇండ్ల నుండి బయటకు కూడా రాలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అరాచకాలను ఎదుర్కొని ఎందాకైనా పోరాడేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉన్నారని, అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకుంటే ఏ దేశంతో యుద్ధం వస్తుందో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులచారి, కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## వార్డు మెంబర్లకు శిక్షణ నిర్వహించిన ఎంపీడీవో అనంతరావు



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండల పరిధిలోని 12 గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు ఆధ్వర్యంలో మొదటిరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందల్వాయి మండలంలో 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారంగా వార్డ్ సభ్యులకు ఉన్న విధులు, బాధ్యతల గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాలలో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమైందని సూచించారు. తమ తమ వీధులలో ఉన్న సమస్యలను సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ల దృష్టికి తీసుకెళ్లి గ్రామసభల ద్వారా సమస్యలను పరిష్కరించడంలో చాలా కీలకమన్నారు. గ్రామాలలో తమ వీధులలో ప్రజలకు సేవ చేయడం చాలా అదృష్టమని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సదస్సులో ఈ శిక్షణ సదస్సులో పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




భిక్కనూరు, బతుకమ్మ :ఆటో డ్రైవర్లు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలనీ జిల్లా ఏ ఎస్పీ చైతన్య రెడ్డి సూచించారు. సోమవారం భిక్కనూరు పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి మండలంలోని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఏఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా చేసేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని అందుకు వాహనదారులు తమతో సహకరించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కంటి వైద్య సిబ్బంది, ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు.